బురద రోడ్డుపై నాటువేసి గ్రామస్తుల నిరసన

బురద రోడ్డుపై నాటేసి నిరసన తెలుపుతున్న మహిళలు

కారేపల్లి, జూలై 31: పల్లెల్లోని అంతర్గత రోడ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బురద రోడ్డుపై నాటువేసి గ్రామస్తులు నిరసన తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా సీపీఎం నాయకులు బుధవారం కారేపల్లి మండలంలోని పాటిమీదగుంపులో గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అంతర్గత రోడ్ల పరిస్థితి గురించి గ్రామస్తులు వారికి వివరించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో బురదమయమైన అంతర్గత రోడ్లపై నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు.

ఎస్‌వీ అకాడమీలో మాక్ పోలింగ్

ఎర్రుపాలెం, జూలై 31: స్థానిక ఎస్‌వీ అకాడమీ వారి ప్రజాణీ విద్యానికేతన్‌లోని విద్యార్థులకు బుధవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతుల వారీగా తరగతి ప్రతినిధి (సీఆర్), పాఠశాల ప్రతినిధి (ఎస్ఆర్)లకు ఎన్నికలు నిర్వహించారు. తరగతి ప్రతినిధులుగా 20 మంది, పాఠశాల ప్రతినిధులుగా నలుగురు పోటీ చేశారు. మొత్తం 352 మంది విద్యార్థులకు 331 మంది ఓటు వేశారు. ఎస్‌వీ అకాడమీ చైర్మన్ ఎం.శ్యాంప్రసాద్, కరస్పాండెంట్ వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొండయ్యకు కేంద్రబృందం అభినందనలు

మధిర రూరల్, జూలై 31: ప్రముఖ సామాజిక సేవకుడు, హెల్త్ అసిస్టెంట్ లంకా కొండయ్యకు కేంద్ర బృందం అభినందనలు తెలిపింది. హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలన కోసం నాటికలు, జానపద నృత్యాలు, తదితర కళల ద్వారా కొన్నేళ్లుగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. బుధవారం ఖమ్మంపాడు హెల్త్ సెంటర్‌ను కేంద్ర బృందం సందర్శించగా పలు ఆరోగ్య రుగ్మతలపై లంకా కొండయ్య జానపద గీతాలు ఆలపించి ప్రజలను చైతన్య పరిచిన తీరును ప్రశంసించారు. ఎంపీడీవో బి.వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

'కార్మికులు ఆరోగ్యంపై భద్రత కలిగి ఉండాలి'

మధిర, జూలై 31: పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులతోపాటు, ఆరోగ్యంపై భద్రత కలిగి ఉండాలని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత సూచించారు. పారిశుధ్య కార్మికుల భద్రత కోసం అప్రాన్‌తోపాటు, సెఫ్టీ హెల్మెట్లను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, నాయకులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్

కూసుమంచి, జూలై 31: పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-2025 విద్యా సంత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు పాఠశాల పరిధిలో నివాస ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 16లోగా ఇవ్వాలని, 2025 జనవరి 18న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

సత్తుపల్లి, జూలై 31: మండలంలోని కిష్టారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండ ప్రభుదాస్ తన సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలు తెచ్చి 55 మంది విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ నరుకుళ్ల విజయ్‌కుమారి, శ్రీలత, అశోక్‌చక్రవర్తి పాల్గొన్నారు.

శేషగిరిరావు సేవలు అభినందనీయం

మామిళ్లగూడెం, జూలై 31: ఎన్‌పీడీసీఎస్‌లో తక్కిళ్లపాటి శేషగిరిరావు సేవలు అభినందనీయమని ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సురేందర్ అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ పొందిన శేషగిరిరావును సర్కిల్ కార్యాలయంలో సన్మానించారు. 33 ఏళ్లపాటు సేవలను అందించారని గుర్తుచేశారు. బాబూరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మిషన్ సేవలు ప్రశంసనీయం

సాంఘిక సంక్షేమశాఖలో చిన్న ఉద్యోగిగా చేరి సూపరింటెండెంట్ స్థాయికి ఎదిగిన మారేల్లి మిషన్ సేవలు ప్రశంసనీయమని ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ కస్తాల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ పొందిన మిషన్‌ను కార్యాలయంలో సన్మానించి మాట్లాడారు. ఎండీ రహీముద్దీన్, రవి, ఉపేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి బీపీ పరీక్ష పరికరాల వితరణ

కారేపల్లి, జూలై 31: బాజుమల్లాయిగూడేనికి చెందిన పోతుల వెంకటేశ్వర్లు మండలంలోని చీమలపాడు ప్రభుత్వ ప్రాథమిక ఉప కేంద్రానికి రెండు బీపీ పరీక్ష పరికరాలను వితరణ చేశారు. వీటిని బుధవారం ఇక్కడికి వైద్యసిబ్బందికి అందజేసి మాట్లాడారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తన కుమారుడు శ్రీధర్ సూచనతో ఈ పరికరాలను అందజేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'నిలిపిన రుణమాఫీపై వెంటనే ప్రకటన చేయాలి'

కొణిజర్ల, జూలై 31: రేషన్‌కార్డు లేదనే కారణంతో నిలిపి రైతుల రుణమాఫీపై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, పార్టీ తెలంగాణ కోర్‌కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

PUBLIC NOTICE

Please taken notice that one Sri. Saadu Ramesh S/o. Saadu Raghavaiah, aged about 48yrs, Occ :Business, R/o.7-8-170, Sri Ram Hills, Housing board Colony, Bonakal Road, Khammam, Khammam District had entered into an Agreement of sale Dt: 08-02-2021 with my client Sri. Vadde Sathyanarayana S/o. vadde Laxmaiah, aged about 63Yrs, Occ: Business, R/o. Nehru Nagar, Khammam had entered into an Agreement of Sale Dt: 08-02-2021, for purchase of all that the Open Agriculture Land totally admeasuring Ac 1-10 Gts in Sy.No.350/AA and Ac. 2-06 Gts in Sy No.443 Total Admeasuring 3-16 Gts Situated at Velugumatla Revenue Village, Khammam Municipal Corporation, Khammam urban Mandal, Khammam District by paying earnest money out of the total agreed consideration.
But till today the above said person did not come forward to get the Registration done in his name by paying balance sale consideration as agreed by both the parties. In view of the same my client has sent a legal notice of intimation to come forward and get the Registration done with in Ten days by paying the balance sale consideration or otherwise the Agreement Of Sale Dt. 08.02.2021 is deemed to be Cancelled.
In View of the above it is here by informed that the said Agreement of Sale Dt: 08.02.2021 pertaining to the above said property in between my client and Sri Saadu Ramesh is perpetually cancelled and not binding on My client apart form the same the said Saadu Ramesh Shall not enttitle for recovery of Advance Amount paid by him
Hence this publication
A.VIJAY BHASKER REDDY, Advocate,
Shop No.5, CV Complex,
4th Floor, Above BATA Show Room,
Hasthinapuram Central, Hyderabad-500 079
Cell: 9505708080

ఎంఈవోగా రాములు

రఘునాథపాలెం, జూలై 31: రఘునాథపాలెం మండల విద్యాశాఖాధికారిగా బీ.రాములు నియమితులయ్యారు. విద్యాశాఖ బదిలీల్లో భాగంగా ఇక్కడ ఎంఈవోగా విధులు నిర్వహించిన ఎం.శ్రీనివాస్ ఖమ్మంరూరల్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సత్తుపల్లి ఎంఈవోగా పనిచేస్తున్న రాములును రఘునాథపాలేనికి కేటాయించారు. ఈ మేరకు విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బుధవారం బదిలీ ఉత్తర్వులు విడుదల చేశారు.

డీఈఈగా వెంకటేశ్వరరావు

సత్తుపల్లి టౌన్, జూలై 31: సత్తుపల్లి పంచాయతీరాజ్ డీఈఈగా ఏ.వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన వీఆర్‌పురం, జూలూరుపాడు, సత్తుపల్లిలో 11 ఏళ్ల పాటు ఏఈగా పని చేశారు. ప్రమోషన్‌పై ఇక్కడి వచ్చిన ఆయన.. డీఈఈగా బాధ్యతలు చేపట్టారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రోటరీనగర్ పాఠశాల పరిశీలనలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

రఘునాథపాలెం, జూలై 31: ఖమ్మంలోని రోటరీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతోందన్నారు. పాఠశాలలోని తాగునీరు, టాయిలెట్లు, కనీస సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో క్రీడా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, హెచ్ఎం పీ పద్మ, ఉపాధ్యాయుడు డీవీ నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

రోటరీనగర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

భూ సేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలి

భూముల పరిశీలనలో అదనపు కలెక్టర్ మదుసూదన్‌నాయక్

ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల వద్ద అధికారులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

మామిళ్లగూడెం, జూలై 31: ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పనులను బుధవారం పరిశీలించిన ఆయన.. ధంసలాపురం వద్ద ఏర్పాటు చేయనున్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల కోసం భూసేకరణపై చర్చించారు. అనంతరం అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ పాయింట్‌లో భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. జాతీయ రహదారుల అధికారులు పెగ్‌మార్క్ పెట్టి కావాల్సిన భూ సేకరణకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఆర్డీవో గణేష్, తహసీల్దార్ స్వామి, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్‌నాయక్ అధికారులకు సూచించారు. సీఎం ప్రజాపాలన, కలెక్టర్ గ్రీవెన్స్ డే పెండింగ్ అర్జీలు, ఆర్టీఐ, కోర్టు కేసుల అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టరేట్ నుంచి బుధవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కార చర్యలను అధికారులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన, గ్రీవెన్స్, పెండింగ్ అర్జీల పరిష్కార చర్యలపై శనివారం నాడు సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీఐ కేసులు, కోర్టు కేసుల విషయమై నిర్ణీతకాలంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ సోమవారం మండలస్థాయిలో తహసీల్దార్ కార్యాలయంలో చేపట్టే ప్రజావాణికి మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పంటల నమోదును త్వరగా పూర్తి చేయాలి: డీఏవో

ఖమ్మం రూరల్: చింతపల్లిలో రైతులతో మాట్లాడుతున్న డీఏవో విజయనిర్మల

రఘునాథపాలెం/ ఖమ్మం రూరల్, జూలై 31: పంటల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) యం.విజయనిర్మల ఏఈవోలను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో బుధవారం పర్యటించి ఆమె రైతుల పంట పొలాలను పరిశీలించారు. రుణమాఫీపై రైతుల అనుమానాలు నివృత్తి చేయాలని, వినూత్న సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తగా పాస్‌పుస్తకాలు పొందిన రైతులు త్వరగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పర్యటన అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అర్బన్ ఏవో బీ.కిశోర్‌బాబు, ఏఈవో అనుషారాణి పాల్గొన్నారు.

చింతపల్లి రైతులతో మాటామంతి..

ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి రైతులతోనూ డీఏవో విజయనిర్మల మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఏవో నాగేశ్వరరావుతో కలిసి గ్రామంలోని రైతులతో మాట్లాడిన ఆమె.. రుణమాఫీ జాబితాలో పేరు లేని అర్హులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఏఈవో ఆదర్శ్, రైతులు పాల్గొన్నారు.

కొడుకులపై తల్లి ఫిర్యాదు

ఎర్రుపాలెం, జూలై 31: మండల కేంద్రానికి చెందిన మగినం వీరమ్మ అనే వృద్ధురాలు తన కొడుకులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. తన భర్త తదనంతరం తన కుమారులైన మగినం వీరభద్రం, నాగేశ్వరరావు.. తన ఇంటిని వారి పేర రాయించుకొని తనను సరిగా పట్టించుకోవడం లేదని బుధవారం ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

ఎర్రుపాలెం, జూలై 31: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 మంది దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లు నందిని చేతుల మీదుగా ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం ప్రతాప్‌రెడ్డి, బండారు నరసింహారావు, గంటా తిరుపతమ్మ, షేక్ ఇస్మాయిల్, కడియం శ్రీనివాసరావు, శీలం వెంకట్రామిరెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు భేష్

మధిర రూరల్, జూలై 31: మండలంలోని ఖమ్మంపాడులో రెండు రోజులుగా కేంద్ర బృందం పర్యటిస్తున్న విషయం తెలిసిందే. పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సెంటర్ టీమ్ సభ్యులు మనీష్‌కుమార్, అశ్వనికుమార్, రోహిత్, వికాస్ బృందం బుధవారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పర్యవేక్షించారు. వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, పారా మెడికల్ సిబ్బంది ద్వారా ఎంపీడీవో బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సేవలు మెరుగ్గా ఉన్నాయని కేంద్రం బృందం ప్రశంసించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల, జూలై 31: మండలంలోని తనికెళ్ల లక్ష్య ఇంజినీరింగ్ క్యాంపస్‌లో గల గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం ఆగస్టు 2 వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.శ్రీవాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీకాం (సీఏ)లో 2, బీకాం (జనరల్)లో 10, బీఎస్సీ (బీజెడ్‌సీ, బీజెడ్‌సీఎస్, ఎంబీజెడ్‌సీ)లో 10, బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్) 25, డేటాసైన్స్‌లో 25 ఖాళీలు ఉన్నట్లు వివరించారు. వివరాల కోసం 9491063083, 8332864686, 9640947467 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

అంగన్‌వాడీ టీచర్‌పై హత్యాయత్నం

పెట్రోల్ పోసి నిప్పంటించిన మరిది కొడుకు

ఆసుపత్రిలో అంగన్‌వాడీ టీచర్

మధిర రూరల్, జూలై 31: మధిర మండలంలోని దెందుకూరు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌పై సొంత మరిది కొడుకు పెట్రోల్ పోసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆస్తి గొడవల నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్ గుర్రం అరుణకుమార్ అనే మహిళపై ఆమె మరిది కొడుకు సాయికుమార్ బుధవారం పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో కుటుంబస భ్యులు ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకటో నెంబర్ అంగన్‌వాడీ సెంటర్‌లో పనిచేస్తున్న ఆమె.. ఉదయం కేంద్రానికి వెళ్లి విధుల్లో ఉంది. ఆ సమయంలో అక్కడకు వచ్చిన సాయి.. 'నీ భర్త వల్ల నా పొలం నాశనమైంది' అంటూ కేకలు వేస్తూ కవర్ సంచుల్లో తెచ్చిన పెట్రోల్ తనపై పోసి నిప్పు అంటించాడని బాధితురాలు పోలీసులకు వాంగ్మూలమిచ్చింది. కాగా, మెరుగైన చికిత్స కోసం ఆమెను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

కలుషిత నీరు తాగి 10 గొర్రెలు మృతి

పెనుబల్లి, జూలై 31: మండలంలోని లంకాసాగర్ క్రాస్‌రోడ్డు సమీపంలో పంజాబీ దాబా వద్ద కలుషితనీరు తాగి 10 గొర్రెలు మృతిచెందాయి. మరో 10 గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. రామచంద్రారావుబంజరకు చెందిన బోలె రాంబాబు అనే వ్యక్తికి చెందిన గొర్రెలు మేత మేస్తూ దాబా వద్ద కలుషితనీరు తాగాయి. వాటిల్లో 10 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. మరో 10 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో పశువైద్యులు సమాచారం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని అక్కడే ఆ గొర్రెలకు వైద్యం అందించారు. దాబా వద్దకు వచ్చే కెమికల్ లారీల నుంచి కెమికల్ లీకై నీళ్లలో కలవడంతో ఆ నీరు కలుషితమైందని, ఆ నీటిని తాగడం వల్లనే తమ గొర్రెలు చనిపోయాయని, సుమారు రూ.3 లక్షల విలువైన గొర్రెలు మృత్యువాతపడ్డాయని గొర్రెల యజమాని కంటతడి పెట్టారు. కాగా, గొర్రెలు తాగిన నీళ్ల నమూనాలను అధికారులను ల్యాబ్‌కు పంపించారు.

మురళీధర్‌రావు సేవలు మరువలేనివి: దొండపాటి

మురళీధర్‌రావును సన్మానిస్తున్న అధికారులు

ఖమ్మం వ్యవసాయం, జూలై 31: జిల్లా సహకార అధికారిగా, ఇతర అనేక శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన మురళీధర్‌రావు చేసిన సేవలు మరువలేనివని డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని డీసీసీబీ సమావేశ మందిరంలో జిల్లా డీసీవో సయ్యద్ ఖుర్షిద్ అధ్యక్షతన బుధవారం జరిగిన మురళీధర్‌రావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. సహకారశాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, రవికుమార్, ఉషశ్రీ, సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో బదిలీ ఉద్యోగికి సన్మానం

పెనుబల్లి, జూలై 31: బదిలీపై వెళ్తున్న ఓ ఉద్యోగికి సహచరులు బుధవారం సన్మానం చేశారు. ఐసీడీఎస్ కల్లూరు సూపర్‌వైజర్ బీఎస్ మధులత ఇటీవలి ట్రాన్స్‌ఫర్లలో భాగంగా మధిర ప్రాజెక్టుకు బదిలీ అయి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెను సెక్టార్ అంగన్‌వాడీలు బుధవారం సన్మానించారు.

ఎర్రుపాలెంలో ఉపాధ్యాయుడికి..

ఎర్రుపాలెం, జూలై 31: మండలంలోని తెల్లపాలెం ప్రాథమిక పాఠశాలలో పది సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేసి మధిర మండలానికి బదిలీపై వెళ్తున్న వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డిను బుధవారం సన్మానించారు.

వైరా రిజర్వాయర్‌లో చేపలవేట..

వలలో చిక్కిన భారీ చేపను చూపుతున్న మత్స్యకారుడు

వైరా టౌన్, జూలై 31 : వైరా రిజర్వాయర్‌లో బుధవారం నుంచి చేపల వేట ప్రారంభం కావడంతో కొనుగోలు చేసేందుకు స్థానికులతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు. అయితే చెరువులోని చేపలను కాంట్రాక్టర్ తీసుకెళ్లడం.. స్థానికులకు విక్రయించేది లేదంటూ చెప్పడంతో చేపల ప్రియులు నిరుత్సాహంతో వెనుదిరిగారు. రిజర్వాయర్‌లో మే నెలలో చేపల వేట ప్రారంభించాల్సి ఉండగా.. నీరు తక్కువగా ఉండడంతో మత్స్యకారులు వేటను నిలిపివేశారు. ఈ కారణంగా చేపల సైజు కూడా పెరుగుతుందని మత్స్యకారులు భావించినా ఆశించిన మేర పెరగలేదు. స్థానికులు మాత్రం చేపలను ఇక్కడ విక్రయించిన తర్వాతే కాంట్రాక్టర్ లారీలో తరలించాలని పట్టుబట్టారు.

వజ్ర టీవీఎస్ అపాచీ బైక్ విడుదల

అపాచీ 160 సీసీ బైకును ఆవిష్కరిస్తున్న ఎంవీఐ వెంకటరమణ

రఘునాథపాలెం, జూలై 31: సరికొత్త వాహనాల తయారీ దిగ్గజ సంస్థ వజ్ర టీవీఎస్ మరో నూతన మోడల్ బైక్‌ను కస్టమర్ల ముందుకు తీసుకొచ్చింది. అపాచీ 160 సీసీ పేరుతో తీసుకొచ్చిన ఈ నూతన వాహన ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని వజ్ర టీవీఎస్ షోరూంలో బుధవారం జరిగింది. ఖమ్మం మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వాకదాని వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై దీనిని ఆవిష్కరించారు. నూతన బైక్ విశిష్టతలను కంపెనీ టెరిటరీ మేనేజర్ సీఎం సునిల్ వివరించారు. షోరూం ఎండీ దినేశ్, సతీమణి సుజన, జీఎం శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ మురళి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన డీడీ

మధిర, జూలై 31: మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతిగృహ అధికారి షేక్ సలీం, ఎస్‌డబ్ల్యూవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'బొజ్జా'కు 'సండ్ర' పరామర్శ

బొజ్జా భాస్కర్‌రావు పరామర్శిస్తున్న సండ్ర

సత్తుపల్లి, జూలై 31: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొజ్జా భాస్కర్‌రావు ఇటీవల ప్రమాదానికి గురై పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం ఆసుపత్రికి వెళ్లి భాస్కర్‌రావును పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, బీఆర్ఎస్ నాయకులు యాగంటి శ్రీనివాసరావు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మర్రికంటి శ్రీనివాసరావు, బెల్లంకొండ రాము పాల్గొన్నారు.

పాముని పట్టి అడవిలో వదిలిన స్నేక్ క్యాచర్

మధిర, జూలై 31: మధిరలోని రామాలయం వీధిలో ఓ ఇంట్లోకి వచ్చిన పాముని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడైన స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ పట్టుకున్నారు. ఓ కుటుంబం ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటోంది. బుధవారం పిల్లలు బయట ఆడుకుంటున్నారు. తల్లి పిల్లలను తీసుకొని ఇంట్లోకి వెళ్లగా మంచంపై పాము ఉండడాన్ని గమనించింది. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా ఆర్‌కే ఫౌండేషన్ రెస్క్యూ టీం బాధ్యులకు తెలియజేసింది. స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ వచ్చి అత్యంత విష సర్పమైన పాముని పట్టుకున్నారు. అనంతరం దానిని అడవిలో వదిలేశారు.

చికిత్స పొందుతూ బాలుడు మృతి

చింతకాని, జూలై 31: చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందిన ఘటన చింతకాని మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన కుంచాల సందీప్ (16) మంగళవారం రాత్రి తోటి మిత్రులు జగదీశ్, ఇస్మాయిల్‌తో కలిసి ఖమ్మం నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నారు. అదే సమయంలో పందిళ్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డుపైకి ఒక్కసారిగా వచ్చిన ట్రాక్టర్‌ను వీరి ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కుంచాల సందీప్ (16) మృతిచెందాడు. మృతుడి తండ్రి బాలాజీ ఫిర్యాధు మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

కూసుమంచి, జూలై 31: కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 3లోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని డీఐఈవో రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో పనిచేయడానికి టీచింగ్ స్టాఫ్ విభాగంలో ఇంగ్లిష్, తెలుగు, సంస్కృ